Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 288 | హైదరాబాద్ | మంగళవారం 01 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కృష్ణా జలాల అక్రమ దోపిడీ మౌనం.. తీరని ద్రోహం

- పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి రైతాంగానికి కాంగ్రెస్ ద్రోహం
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న కేఆర్ఎంబీ .. తక్షణమే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలి
- మాజీ మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 31 (ప్రజాతీర్పు)**

నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ అడ్డగోలుగా నీటి దోపిడీకి పాల్పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపకపోవడం ద్వారా తెలంగాణ రైతాంగానికి చేస్తున్న మోసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా హరీష్‌రావు స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కేఆర్ఎంబీ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోందని, ఒకవైపు కృష్ణా బేసిన్‌లో భాగమైన బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ ద్వారా తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ రెడ్డి ప్ర భుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు. రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతాంగానికి ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రో హమని, తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారని నిలదీశారు. ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాల ను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషి స్తే..



-2వ పేజీలో



## హెచ్4 వీసాదారులకు ట్రంప్ ఝలక్!

- ఈఏడీ కేటగిరీ 26 రద్దుకు ప్రతిపాదన
- అమెరికాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు గండి

**న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ప్రజాతీర్పు)**

అమెరికాలో విదేశీయుల ఉద్యోగ అవకాశాలపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి కొరడా ఝుళిపించేందుకు సిద్ధపడుతున్నారు. హెచ్4 వీసాలపై అమెరికాలో ఉన్నవారు ఆ దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు కల్పిస్తున్న నిబంధనను తొలగించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు అమెరికాకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) ఆర్‌ఐఎన్ 1615ఏడీ14 ప్రతిపాదనలను రూపొందించింది. ఇది

-2వ పేజీలో



## యుద్ధానికి ముగింపు పలకండి!

మనవత్వాన్ని యుద్ధం వెనక్కు నెడుతుంది

శాంతిస్థాపనకు అన్నివిధాలా సహకరిస్తాం

- ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారా శాంతి నెలకొల్పాలి..
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు భారత ప్రధాని మోదీ విజ్ఞప్తి
- బిష్కెక్ 'ఎస్‌సీఓ' శిఖరాగ్ర సదస్సులో ఇరు దేశాధినేతల భేటీ

**బిష్కెక్, ఆగస్టు 31**

ఉక్రెయిన్‌పై యుద్ధాని కి ముగింపు పలకాలని, ఆ దిశగా ముందడు గు వేయాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు భారత ప్రధాని విజ్ఞప్తి చేశారు. అం దుకు అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు. ఉక్రెయిన్ రష్యా మధ్య శతృత్వం సమసిపోయేందుకు కృషి చేస్తామని తెలిపారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో సోమవారం

-2వ పేజీలో



# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

## వెయ్యి రోజులుగా పనిచేస్తూనే ఉన్నా: ముఖ్యమంత్రి రేవంత్

- ప్రతిపక్ష నాయకుడు పేదల కోసం ఒక్క గంట కూడా పనిచేయలేదు
- ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి
- ఇందుకోసం జిల్లాల్లో బైక్ ర్యాలీలు, 6న హైదరాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేయాలి
- లేదంటే 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావాలి
- ఎవరేం చేశారో చర్చిద్దాం.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం
- మూసారాంబాగ్ హైలెవల్ వంతెన ప్రారంభ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**హైదరాబాద్, ఆగస్టు 31 (ప్రజాతీర్పు)**

ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన

-2వ పేజీలో



## బిహార్ ప్రభుత్వ గర్వం అణుస్తా

పేదోడి బిడ్డను కలవడం ఇష్టం లేదని చెప్పండి మోదీగారు!

- ఆందోళనలో పాల్గొంటే అమ్మానాన్నలను కొడతారా?
- మరోసారి చెలరేగిన చిచ్చరపిడుగు

-2లో



## సిరిసిల్ల జిల్లా దగ్గర్లో మోగిన 'రైలు కూత , గుర్రాల గొంది వరకు విజయవంతంగా ట్రయల్ రన్!

**సిరిసిల్ల, ఆగస్టు 31 (ప్రజాతీర్పు)**

కొత్తపల్లి–మనోహరాబాద్ నూతన రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా, జిల్లా సరిహద్దులోని దగ్గర్లో సిద్దిపేట జిల్లా గుర్రాల గొంది వరకు నిర్వహించిన రైల్వే ట్రయల్ రన్ విజయవంతమైంది. రైల్వే అధికారులు ఇంజిన్‌ను నడిపి పట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సిరిసిల్లలోని చేనేత, జౌళి ఉత్పత్తుల రవాణాకు కొత్త ఊపిరి అందడమే కాకుండా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు రవాణా కష్టాలు తప్పనున్నాయి. త్వరలోనే సిరిసిల్ల పట్టణ శివారు వరకు పనులు పూర్తి చేసి ప్రయాణికుల రైళ్లను అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.




## రవాణా శాఖకు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలి

ప్రభుత్వానికి రవాణాశాఖధికారి విజ్ఞప్తి

**(ఎం. శ్రావణి, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ ) ఆగష్టు, 31**

కరీంనగర్ రీజినల్ రవాణా శాఖ కు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని రవాణా శాఖ అధికారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, తమ శాఖకు సరైన పార్కింగ్ సౌకర్యం లేకనే సీజ్ చేసిన వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్ ల లోనే పార్కింగ్ చేయాల్సి వస్తుందని తెలిపారు, ఈ సందర్భంగా 'ప్రజాతీర్పు ప్రతినిధితో' మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత

-2వ పేజీలో




## కాంగ్రెస్ సర్కారు 30% కమీషన్లతో నడుస్తోంది

22ఏ భూముల అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**సిద్దిపేట, ఆగస్టు 31 (ప్రజాతీర్పు)**

రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు 30% కమీషన్లతో నడుస్తోందని, పేదల భూముల్లోనూ కమీషన్లు తీసుకుంటున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆరోపించారు. 22ఏలో ఎన్ని ఎకరాలు చేర్చారు... ఎందుకీ పరిస్థితి వచ్చిందనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సిటింగ్

-2వ పేజీలో

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)



కుటుంబం నుంచి ఒక్కరైనా ఉన్నారా అని నిలదీశారు. కేసీఆర్ పాలనలో కొందరు కలిసి రూ. లక్ష కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ఈ వెయ్యి రోజుల్లో వేతనంగా రూ. 1.24 కోట్లు, వాహనాలు, సెక్యూరిటీ, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ. 21 కోట్లు ఖర్చు చేశామని సీఎం వివరించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగైనా ఏడాదిపాటు విధులకు హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారని.. మరి ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్‌ను ఏం చేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వాలు విఫలమవడం చూస్తాం కానీ.. ఇక్కడ ప్రతిపక్ష నాయకుడే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మండలాలు, జిల్లా కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 6న ఇందిరా పార్క్ వద్ద కేసీఆర్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టాలని.. 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు ధైర్యముంటే కేసీఆర్ వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. పదేళ్లలో కేసీఆర్ ఏం చేశారో వెయ్యి రోజుల్లో తాను ఏం చేశానో చర్చిద్దామన్నారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే తన వెయ్యి రోజుల పాలనను వైఫల్యమంటున్నారని.. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలన్నింటినీ తాము కొనసాగిస్తున్నామని సీఎం గుర్తుచేశారు.

### విధ్వంసం నుంచి వికాసం వైపు..

విధ్వంసమైన తెలంగాణను ఒక్కొక్కటిగా కూడదీసుకుంటూ వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వెయ్యి రోజుల పాలనలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 27.50 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని.. ప్రభుత్వ బడుల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టే పరిస్థితిని ఎవరూ ఊహించి ఉండరన్నారు. గత పదేళ్లలో గ్రూప్1, 2, 3, 4 పరీక్షలతోపాటు పోలీసు, ఉపాధ్యాయ, వైద్య, నర్సింగ్ తదితర ఏ శాఖలోనూ ప్రభుత్వ నియామకాలు చేపట్టలేదని సీఎం రేవంత్ ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల వ్యవధిలోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని స్పష్టం చేశారు. తెలంగాణలో అప్పుల్లేని రైతులు ఉన్నారని నీతి ఆయోగ్ చెబుతోందని సీఎం అన్నారు.

రాష్ట్రంలోని టిమ్స్ ఆసుపత్రులకు ప్రముఖ తెలంగాణ నేతల పేర్లు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా సనత్‌నగర్ టిమ్స్‌కు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేరు, అల్వాల్ టిమ్స్‌కు టి. అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూ జీ పేరు, వరంగల్ టిమ్స్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెడుతున్నట్లు వెల్లడించారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తూ, గత 30 నెలల్లో పేదల ఆరోగ్యం కోసం రూ. 5,200 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కేసీఆర్ తన పాలనలో కూలిపోయే దశలో ఉన్న ఉస్మానియా ఆసుపత్రిని కూడా కొత్తగా నిర్మించాలనే ఆలోచన చేయలేదని, ఏనాడైనా పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన భావించారా అని ప్రశ్నించారు.

### వారంతా నా కుటుంబ సభ్యులే

'ఉద్యోగ సంఘాలు నన్ను బెదిరిస్తున్నాయి.. కాదు కాదు, వారంతా నా కుటుంబ సభ్యులే. వారి సమస్యలను నేను పూర్తిగా అర్థం చేసుకుంటా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత 32 నెలల పాలనలో ఏ ఒక్క నెలైనా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వకుండా ఆపేశానేమో ఉద్యోగులంతా ఆలోచించాలని కోరారు. 'ఒకప్పుడు చెక్కులు బౌన్స్ అవుతున్నాయని, సిబిల్ స్కోర్ పడిపోతోందని ఉద్యోగ సంఘాల నేతలే చెప్పారు. కానీ 2024 జనవరి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీఖునే వేతనాలు ఇస్తున్నాం. ఆనాడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలకోసారి ఇచ్చే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ప్రతి నెలా 5వ తేదీలోపే వేతనాలు జమ అవుతున్నాయి. అధికారులు ఎక్కడైనా అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా చెప్పాను'అని సీఎం స్పష్టం చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచడంతో, వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ భారం 2024 నుంచే తనపై పడిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నెలకు వెయ్యి మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా, ఒక్కో ఉద్యోగికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల వరకు చెల్లించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 వేల కోట్ల బకాయిలను వదిలి వెళ్లినా ఉద్యోగుల బాధలను చూసి మిగతా పనులన్నీ పక్కన పెట్టి వంద రోజుల్లోనే రూ.6 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను విడుదల చేశామని సీఎం గుర్తుచేశారు. గత ప్రభుత్వం పీఆర్సీ ఇవ్వకపోయినా తాము ఇచ్చామని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రతా కార్డులు లేకపోతే నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు వాటిని పునరుద్ధరించామని చెప్పారు.ఆర్టీసీ కార్మికులను ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం కింద గత 32 నెలల్లో ఆర్టీసీకి రూ. 11 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యేలు వెంకటేశ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీగణేష్, నవీన్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణణ్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తదితరులు పాల్గొన్నారు.

# హెచ్4 వీసాదారులకు ట్రంప్ ఝలక్!

(మొదటి పేజీ తరువాయి)




దీర్ఘకాలంగా ప్రతిపా దనలో ఉన్న అంశమని కూడా పేర్కొంది.

### ఈఏడీ కేటగిరీ 26 అంటే...

అమెరికాలో హెచ్1 బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు హెచ్4 వీసాలను మంజూరు చేస్తారు. డిపెండెంట్ జీవిత భాగస్వాములుగా హెచ్4 వీసా పొందినవారు అమెరికాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు 2015 నుంచి అనుమతిస్తున్నారు. ఇందుకు కొన్ని షరతులతో అనుమతిస్తూ ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఈఏడీ)లోని కేటగిరీ 26 కింద ఈ అవకాశం కల్పించారు. దీనిప్రకారం హెచ్1 బీ వీసాదారు ఆమోదిత ఎంప్లాయింట్ ఆధారిత ఇమ్మిగ్రెంట్ అయ్యుండాలి. ఆ వీసాదారుకు సాధారణంగా అనుమతి ఉండే ఆరేళ్ల గడువు కంటే పొడిగింపు లభించి ఉండాలి. ఆ విధమైన హెచ్1 బీ వీసాదారు జీవిత భాగస్వామి (హెచ్4 వీసాదారు) దరఖాస్తు చేసుకుంటే అమెరికాలో ఉద్యోగం చేసేందుకు, ఉద్యోగం మారేందుకు, స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందేందుకు, సొంతంగా ఏదైనా కెరీర్‌ను కొనసాగించేందుకు ఈఏడీ కేటగిరీ 26 కింద అనుమతిస్తారు.

**భారతీయులపై ఎఫెక్ట్ :** హెచ్4 వీసా ప్రయోజనం పొందుతున్న వారిలో పెద్ద సంఖ్యలో భారతీయులే ఉండటంతో ప్రస్తుతం అమెరికాలోని భారతీయుల్లో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈఏడీ హెచ్4 వీసాదారులు దాదాపు 1.50 కోట్ల మంది ఉండడం గమనార్హం. వారిలో భారత మూలాలు ఉన్నవారు 50 లక్షలకుపైగా ఉన్నట్టు అంచనా. ఇక ఈఏడీ కేటగిరీ 26 కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు, భవిష్యత్‌లో దరఖాస్తు చేసుకునేవారిలో అత్యధికులు భారతీయ అమెరికన్లే ఉంటారని నిపుణులు చెబుతున్నారు. అంటే ఈఏడీ కేటగిరీ 26 రద్దు చేస్తే అత్యధికంగా నష్టపోయేది భారతీయ అమెరికన్లేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# రవాణా శాఖకు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూల్స్ పాటించాలని సూచించారు, వాహనదారులు రోడ్డు భద్రతలను పాటించకపోవడం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు, ఇటీవల రెండు నెలల క్రీతం జయశంకర్ భూపాల్ పల్లిలో బొగ్గు లోడ్ టిప్పర్ అతివేగం వల్ల తమ శాఖధికారి విధినిర్వహణలో మరణించాడని అయన ఆవేదన వ్యక్తం చేశారు, ఖమ్మం జిల్లా రామానూజవరం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేపై హైదరాబాద్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ స్వర్ణ కాంతి జశ్వంత్ యాక్సిడెంట్లో మరణించాడని విచారం వ్యక్తం చేసారు, వాహనదారులు రోడ్ భద్రతలు పాటించాలని కోరారు, అలాగే సరైన సమయము లో రోడ్ టాక్సీ లు చెల్లించి తమశాఖకు సహకరించాలన్నారు,సీజ్ చేసిన వాహనాల వేలం పాటల నిర్వహణలకు ఉన్నాధికారులు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కరీంనగర్ రవాణా కార్యాలయంలో మహిళా సిబ్బందికి విశ్రాంతి గదులు, రక్షనతో కూడిన సౌకర్యాలు కల్పించాలని ఉన్నతాధికారును కోరారు.

# కాంగ్రెస్ 30% కమీషన్లతో నడుస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నిషేధిత జాబితా నుంచి రైతులు, పేదల భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ.. భాజపా ఆధ్వర్యంలో సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ... 'సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వాన్ని స్థిరాస్తి సంస్థ మాదిరి నడిపిస్తున్నారు. భూములన్నింటిని అదే ధోరణిలో చూస్తున్నారు. నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటే రెవెన్యూ అధికారులు లంచం డిమాండ్ చేస్తున్నారు. 22ఏ భూముల వ్యవహారంలో తప్పు ఒప్పుకొన్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి వారం రోజుల్లో దాన్ని సరిదిద్దాలి. లేదంటే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తాం' అని హెచ్చరించారు.

# యుద్ధానికి ముగింపు పలకండి!

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరా గ్ర సదస్సులో ఇరు దేశాధినేతలు సుమారు అరగంట వరకు భేటీ అయ్యారు. ఈ ద్వైపాక్షిక భేటీలో వాణిజ్యం, ఇంధనం, రక్షణ రంగాల్లో పరస్పర సహకారం గురించి ప్రధానంగా చర్చించారు. భేటీలో మోదీ మాట్లాడుతూ.. నిరంత ర యుద్ధం చేయడమంటే మానవత్వాన్ని వెనక్కు నెట్టడమేనని అభిప్రాయపడ్డారు. మహాత్మాగాంధీ, గౌతమ బుద్ధుడు ప్రబోధాలను అనుసరించి శాంతి స్థాపన దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. చర్చలు, దౌత్యం ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పునరుద్ఘాటించారు. తర్వాత పుతిన్‌పై పొగడ్తల వర్షం కురిపించారు. పుతిన్ తన ప్రియ మిత్రుడని, ఎప్పుడూ తనను కలిసినా సంతోషంగా ఉంటుందని కొనియాడారు. ద్వైపాక్షిక సమావేశం పూర్తయిన తర్వాత ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రయాణించి బిష్కెక్ నగరంలోని అరేనా వరల్డ్ నొమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. కారులో పుతిన్‌తో ఉన్న చిత్రాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. వీరద్దరి సరదా ప్రయాణాన్ని 'కార్ డిప్లమసీ' అంటూ కామెంట్ చేస్తున్నారు.

భేటీలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ మాట్లాడుతూ.. తాము యుద్ధాన్ని కోరుకోవడం లేదని, చర్చల ద్వారా శాంతినెలకొల్పేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. కానీ, అమెరికా చర్చలు కోరుకోవడం లేదని కుండబద్దలు కొట్టారు. ఇప్పటికైనా దాడుల జోలికి వెళ్లకుండా చర్చలకు వస్తే తమకు కూడా సంతోషమని స్పష్టం చేశారు. అగ్రరాజ్యం స్పందించే తీరును బట్టి తాము కూడా స్పందిస్తామని, తమపై దురాక్రమణను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఒక్క తమ దేశానికే కాదని, ప్రపంచ దేశాలకూ హానికరమని నొక్కిచెప్పారు. యుద్ధ సమయంలో ఇరాన్‌కు భారత్ అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని పరిష్కరించేందుకు భారత్‌తోపాటు మరిన్ని దేశాలు ముందుకు రావాలని ఎస్‌సీఓ వేదికగా పిలుపునిచ్చారు. భారత్ చొరవ తీసుకుని మరిన్ని దేశాలను ఒప్పించాలని కోరారు.

### భారత్ కిర్గిస్థాన్ బంధం బలోపేతం

భారత ప్రధాని మోదీ ఎస్‌సీఓ వేదికగా కిర్గిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్‌తో ద్వైపాక్షిక భేటీ నిర్వహించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య, స్నేహ సంబంధాల బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. మోదీ అంతముందుకు బిష్కెక్‌లోని మహాత్మాగాంధీ స్మారక ఘాట్‌కు వెళ్లారు. అక్కడ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రవాస భారతీయులు, విద్యార్థులు, పర్యావరణ వేత్తలు, యోగా అభ్యాసకులు, సాంస్కృతిక ప్రతినిధులతో భేటీ అయి ఆప్యాయంగా ముచ్చటించారు. మోదీ వెంట భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ ఉన్నారు.

### ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్‌తో భేటీ

పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు భారత్ నుంచి అన్నిరకాల సహాయ సహకరా లు అందిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చా రు. దౌత్యమార్గాల ద్వారానే పశ్చిమాసియాలో శాంతిస్థాపన సాధ్యమని నొక్కిచెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భాగంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో మోదీ భేటీ అయ్యారు. ఫిబ్రవరిలో అమెరికా -ఇరాన్ మధ్య యుద్ధం పారంభమైన తర్వాత ఇరాన్ ప్రభుత్వ పెద్దతో మోదీ భేటీ కావడం మొదటిసారి కావడంతో అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నది. భేటీలో ప్రధానంగా యుద్ధం ముగింపు, హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. భవిష్యత్‌లో ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను విస్తరించే అంశం కూడా చర్చకు వచ్చింది. ఈ సం దర్భంగా మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఇరాన్ శాయశక్తులా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇరాన్‌తో భారత్ నెరపుతున్న శతబ్దాల స్నేహ సంబంధాలను మరింత బలోపే తం చేయాలని ఆకాంక్షించారు. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూడాలని కోరారు. అనంతరం సెప్టెంబర్ స్రప్త, స్త్రఅవ తేదీల్లో భారత రాజధాని ఢిల్లీలో జరుగనున్న 'బ్రిక్స్' శిఖరా గ్ర సదస్సుకు పెజిష్కియాన్‌ను ఆహ్వానించారు. భేటీకి ఇరాన్ విదేశాంగ మంత్రి సెయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ కూడా ప్రాతినిధ్యం వహించారు.




# కృష్ణా జలాల అక్రమ దోపిడీ మౌనం.. తీరని ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే స్పందించాలని, కేఆర్ఎంబీపై ఒత్తి డి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రా జెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫ రా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

### ఇంకెంతమంది బలి కావాలి?

గురుకులంలో చదివి, పేదరికాన్ని జ యించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణ హత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని, హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరిం త ఆందోళన కలిగిస్తున్నాయని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలు హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు రాష్ట్రం లో భద్రత డొల్లతనాన్ని బయటపెడుతుం టే.. ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని, హోం శాఖను కూ డా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారూ.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే మీ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే మీ ప్రభుత్వం మేల్కొంటుంది? మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై స మగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలని, రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరి చేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బిహార్ ప్రభుత్వ గర్వం అణుస్తా

న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ప్రజాతీర్పు)

బిహార్ చిచ్చరపిడుగు ఆదిత్యకుమార్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షార్థుల ఆందోళనలో భాగమై నెట్‌లో వైరల్ అయిన ఈ ఆరేళ్ల కుర్రాడు తల్లిదండ్రులపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ స్టేషన్ ముందు ధర్నా కొనసాగిస్తున్నాడు. భైఠాయింపు మొదలైంది ఆదివారమైనప్పటికీ సోమవారం ఆదిత్యకుమార్ చేసిన వ్యాఖ్యలు మరోసారి 'పిట్ట కొంచెం.. కూతఘనం"అన్న సామెతను గుర్తు చేశాయి. "కొండను తవ్వి రహదారిని నిర్మించిన దశరథ్‌రామ్ మాంఝీ మాదిరిగా ఈ ప్రభుత్వపు గర్వం అణచివేస్తా"అని ఆదిత్యకుమార్ ప్రకటించాడు. ఆగస్టు 25న బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షార్థులు తమ ఆందోళనలో భాగంగా ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరిని ఇంటివద్దే ఘెరావ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల్లో ఆదిత్యకుమార్ కూడా పాల్గొన్నాడు. ఇతడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించి "వీడితో జాగ్రత్త"అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అయితే తనను కస్టడీలోకి తీసుకున్న సమయంలో పోలీసులు తల్లిదండ్రులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని కొట్టారని ఆదిత్యకుమార్ ఆరోపిస్తున్నాడు. పోలీసులు మాత్రం కుర్రాడిని తల్లికి అప్పగించామని, అతడి భద్రతను దృష్టిలో ఉంచుకునే పోలీసు స్టేషన్‌లో కూర్చోబెట్టామని చెబుతున్నారు. కానీ పోలీసుల వ్యాఖ్యలను ఆదిత్య అస్సలు నమ్మడం లేదు.. "తల్లిదండ్రులకు న్యాయం జరగాలి. ఈ డిమాండ్ తీరే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదు"అని భీష్మించుకున్నాడు. "నా మాదిరే పోలీసుల చేతుల్లో దెబ్బలు తిన్న తల్లిదండ్రులకూ భరోసా ఇస్తున్నా. దశరథ్‌రామ్ మాంఝీ ఎలాగైతే కొండను తవ్వి రోడ్డు నిర్మించాడో నేను కూడా ఈ ప్రభుత్వపు గర్వాన్ని అణచివేస్తా"అని మీడియా ప్రతినిధుల ముందు ప్రతిజ్ఞ చేశాడు. ఒక చేతిలో రాజ్యాంగ ప్రతితో ఆదిత్య మాట్లాడుతూ... "విద్యార్థుల ఆందోళనలో పాల్గొన్నారన్న కారణంగా ఎవరి తల్లిదండ్రులనైనా కొట్టవచ్చునని ఇందులో ఎక్కడ రాసుందో ఎవరైనా చూపించగలరా?"అని ప్రశ్నించాడు. ప్రధాని నరేంద్ర మోదీ తనను కలవాలని, లేదంటే బీద పిల్లాడిని కలవడం ఇష్టం లేదని సోషల్ మీడియాలో పోస్టు అయినా చేయాలని డిమాండ్ చేస్తున్నాడు ఈ బుడతడు. ప్రధాని నరేంద్ర మోదీ ఓట్ల కోసం రోడ్ షోలూ చేస్తారు. అలాంటప్పుడు ఒక పిల్లాడిని ఎందుకు కలవకూడదు? అని నిలదీశాడు. తన తల్లిదండ్రులను కొట్టిన విషయంలో జోక్యం చేసుకోవాలని ఆదిత్యకుమార్ ఆదివారం కూడా ప్రధాని నరేంద్రమోదీని అభ్యర్థించాడు. దీనికి ఒక రోజు ముందే పోలీసుల దౌర్జన్యంపై న్యాయవిచారణ కోరుతూ బీహార్ డీజీపీకి వినతి పత్రం సమర్పించానని ఆదిత్య చెప్పడం కొసమెరుపు!



# కాలనీ బస్ నెం 281, 281 వారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావటం చాలా సంతోషకరం - పొలగోని సహదేవ్ గౌడ్

(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 31:

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి 281వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా పొలగోని సహదేవ్ గౌడ్ (అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ, యమ్నంపేట) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యమ్నంపేట్ రూట్ బస్ నెం 281, 281 వారం ముఖ్య అతిధిగా రావటం చాలా సంతోషకరం - పొలగోని సహదేవ్ గౌడ్ (అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ, యమ్నంపేట) అన్నారు. సహదేవ్ డా. బాబాసాహెబ్ అంబెడ్కర్ భారత రాజ్యాంగం రూపొందించటం వల్లే ఈరోజు బహుజనులు సామాజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా అగ్రవర్ణాలకు పోటీ పడే విధంగా ఎదుగుతున్నారు అని చెప్పారు. డా. బాబాసాహెబ్ అంబెడ్కర్ బడుగు బలహీన అట్టడుగు వర్గాల జాతిపిత అని కీర్తించారు. నిత్యపూలమాల కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న అరుణ్ కుమార్ కి నా పూర్తి సహాయసహకారాలు ఉంటాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మీసాల రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. అయన చరిత్ర తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం), కె నర్సింగ్ రావు, రేగు సత్యనారాయణ, ఎన్ వెంకట్ రెడ్డి, మీసాల రాజేష్ కుమార్, కడప రవి, గంగారాం అంజయ్య, కడప నిఖిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిధిత్వం ఫలించింది.. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు 11 రకాల పత్రాల ఆన్‌లైన్ ఆప్షన్లు అందుబాటులోకి!

**హైదరాబాద్, ఆగస్టు 31,**
**ఇమ్రాన్ జోఫ్రీ (ప్రజాతీర్పు)**

తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా నోటీసులకు సమాధానాలు సమర్పించే సమయంలో 11 రకాల సహాయక పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ హమ్ ఫౌండేషన్‌కు చెందిన అడ్వకేట్లు నేహా అఫ్రీన్, ఖుద్సియా తబస్సుమ్ తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించిన వినతికి సానుకూల స్పందన లభించింది. ఇంతకుముందు ఎస్ఐఆర్ నోటీసు రిప్లైను ఆన్‌లైన్‌లో సమర్పించే పోర్టల్‌లో కేవలం జనన ధ్రువీకరణ పత్రం, మెట్రిక్యులేషన్/విద్యా ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ అనే మూడు రకాల పత్రాలను మాత్రమే అప్‌లోడ్ చేసే అవకాశాలు ఉండేవి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన ఇతర పత్రాలు తమ వద్ద ఉన్నప్పటికీ, ఆన్‌లైన్‌లో పరిమితమైన ఆప్షన్లు మాత్రమే ఉండటంతో నిజమైన ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రతినిధిత్వంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చేసిన విజ్ఞప్తి అనంతరం ప్రస్తుతం ఎస్ఐఆర్‌లో సూచించిన మొత్తం 11 రకాల పత్రాల కేటగిరీలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ఓటర్లు తమ వద్ద ఉన్న, తమ కేసుకు సంబంధించిన తగిన పత్రాలను ఆన్‌లైన్‌లో సమర్పించుకునే అవకాశం కలిగింది. ఆన్‌లైన్ వ్యవస్థలో సాంకేతిక పరిమితుల కారణంగా ఓటర్లు తమ వద్ద ఉన్న గుర్తింపు లేదా ఇతర సంబంధిత పత్రాలను సమర్పించుకోలేని పరిస్థితి రాకుండా, మొత్తం 11 కేటగిరీలను అందుబాటులో ఉంచాలని ప్రతినిధిత్వంలో ప్రత్యేకంగా కోరారు. ఈ పరిణామాన్ని అడ్వకేట్ నేహా అఫ్రీన్ స్వాగతించారు. ఈ మార్పు వల్ల నిజమైన ఓటర్లు తమ వద్ద ఉన్న పత్రాలను సమర్పించుకోవడానికి వీలు కలుగుతుందని, ఎస్ఐఆర్ వెరిఫికేషన్ సమయంలో అనవసరమైన విధానపరమైన ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ÿ"ఇది విధానపరమైన న్యాయబద్ధత దిశగా ఒక ముఖ్యమైన అడుగు. సాంకేతిక పరిమితి కారణంగా అర్హత కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఎలాంటి అడ్డంకి ఏర్పడకూడదు."" తెలంగాణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో 11 రకాల పత్రాలను ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం కల్పించడం ఓటర్లకు అనుకూలమైన, పౌరుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకున్న చర్యగా పలువురు స్వాగతిస్తున్నారు.



## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం అభినందనీయం

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...
- రిటైర్డ్ ఉద్యోగి శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే ప్రశంస...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 31.**

ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, గుట్కా, తంబాకు వంటి ప్రాణాంతక అలవాట్లకు దూరంగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ దాతల సహకారంతో సమకూర్చిన రూ.40,000 ఆర్థిక సాయాన్ని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా. సంజయ్ కుమార్ చేతుల మీదుగా క్యాన్సర్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూకపల్లికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ, పీఈటీ స్కాన్ తదితర వైద్య పరీక్షల ఖర్చులకు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గుర్తించిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ చొరవ తీసుకున్నారని తెలిపారు. దాతల సహకారంతో పాటు తను కొంత మొత్తం కలిపి రూ.40,000 జమ చేసి, తన చేతుల మీదుగా బాధితుడికి ఇప్పించడం చాలా అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. వైద్యం ఎంతో ఖరీదైనదవుతున్న ఈ రోజుల్లో, గుట్కా, తంబాకు నమలడం వల్లనే నోటి క్యాన్సర్లు విపరీతంగా పెరుగుతున్నాయని ఒక డాక్టర్‌గా ప్రజలను హెచ్చరించారు. ఆపదలో ఉన్న బాధితుడిని ఆదుకునేందుకు ముందుకొచ్చిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ కు సహకరించిన దాతలందరికీ ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.



## రాజారాంపల్లి గ్రామానికి సరిహద్దులు నిర్ణయించాలి

- ప్రజావాణి లో అర్జీ సమర్పించిన గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 31:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి సరిహద్దులు నిర్ణయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ప్రజావాణిలో అధికారులకు అర్జీ సమర్పించారు. రాజారాం పల్లి గ్రామపంచాయతీ ఏర్పాటై సుమారుగా 30 సంవత్సరాలు అవుతుందని, అప్పటి నుండి ఇప్పటివరకు గ్రామానికి సరిహద్దులు లేవని, గ్రామానికి చెందిన రైతుల భూములకు సర్వే నెంబర్లు కూడా సరిగా లేవని, అధికారులు స్పందించి రాజరాంపల్లి గ్రామానికి సరిహద్దులు నిర్ణయించాలని సర్పంచ్ రమేష్ యాదవ్ తన అర్జీలో కోరారు.

## ప్రజావాణికి 17 దరఖాస్తులు

**రామడుగు, ఆగస్టు31 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అధికారులకు అర్జీలు సమర్పించారు. వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 11 ఉండగా, పంచాయతీరాజ్ శాఖకు 5, పోలీసు శాఖకు 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు. అర్జీల్లో భూ సమస్యలు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# డంపింగ్ యార్డ్‌ను తరలించాలి.. రోడ్లు, డ్రైనేజీలు బాగు చేయాలి

- ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**కరీంనగర్, ఆగస్టు 31 (ప్రజా తీర్పు):**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ.. కరీంనగర్ పట్టణంలోని డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాకాలంలో చెత్త తడిసి దుర్వాసన వెదజల్లుతుండగా, ఎండాకాలంలో డంపింగ్ యార్డ్‌కు నిప్పంటుకుని దట్టమైన పొగ వెలువడటం వల్ల ప్రజలు శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌ను తరలించాలని సీపీఎం ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళనలు, పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీకి మేయర్ పదవి ఇస్తే నెల రోజుల్లో డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. నగరంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందని, కొద్దిపాటి వర్షానికే కరీంనగర్ పట్టణం జలమయంగా మారుతోందని అన్నారు. కొత్త పాలకవర్గం తగిన నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ నల్లా కనెక్షన్ల ద్వారా కేవలం 30 నుంచి 40 నిమిషాల పాటు మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారని, అది కూడా రెండు మూడు రోజులకు ఒకసారి వస్తోందని తెలిపారు. నగర ప్రజలకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా తాగునీరు అందేలా నగర మేయర్, మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే ఫారంలో అనేక తప్పిదాలు ఉన్నాయని, వాటి కారణంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి వస్తున్నప్పటికీ సరైన సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరిందని, పక్కా భవనం నిర్మించి ఆధునిక సౌకర్యాలతో లైబ్రరీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో ప్రజలు ఇళ్లు నిర్మించుకునే సమయంలో చెస్ ద్వారా లైబ్రరీ పన్ను కూడా వసూలు చేస్తున్నారని, ఇప్పటివరకు కోట్లాది రూపాయలు వసూలు చేసినప్పటికీ లైబ్రరీ భవనం ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అడిషనల్ కమిషనర్ ఆయాజ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు వట్టి జగదీష్, నాయకులు రోహిత్, పాతూరి లింగారెడ్డి, గుర్రం రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో సమస్యల వెల్లువ.. పరిష్కరించాలని కాంగ్రెస్ వినతి

**తాండూర్, ఆగస్టు 31:**
**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ రిపోర్టర్)**

తాండూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు పలు వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. తాండూర్ ఐబీ మెయిన్‌రోడ్డులోని సుభద్ర కాలనీలో రేషన్ షాప్ లేకపోవడంతో స్థానిక ప్రజలు రేషన్ సరుకుల కోసం తాండూర్ పట్టణానికి వెళ్లాల్సి వస్తోందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోనే రేషన్ షాప్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. అదేవిధంగా తాండూర్ గ్రామంలో మీ-సేవ కేంద్రం లేకపోవడంతో వివిధ ప్రభుత్వ సేవల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాండూర్ గ్రామంలో మీ-సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. సుభద్ర కాలనీలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చెడు వ్యసనాలకు బానిసై రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. కాలనీలో పోలీసుల నిఘాను పెంచి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ మేరకు తాండూర్ మండల ఎంపీడీవో పి. శ్రీనివాస్, తాండూర్ మండల తహసీల్దార్ యు. జ్యోత్స్నకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్, జీధుల వేణు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని వినతి

**పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఆగస్టు 31**



టేకులపల్లి మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. పాఠశాలల సమస్యలు, డిప్యూటేషన్లు, ఖాళీ పోస్టుల భర్తీపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని, జిల్లా నాయకులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 31.**

పోలీసు శాఖలో దీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు అధికారులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పనిచేయడం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని అన్నారు. ఉద్యోగ జీవితమంతా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించిన అధికారుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనేది సేవలకు ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధికారులు జమీల్ అహ్మద్ (ఎస్ఐ) , సీహెచ్. శ్రీనివాస్, (ఏఎస్ఐ), ఆర్. కృష్ణ కుమార్,(ఏఎస్ఐ), ఏ. శ్రీనివాస్ (హెడ్ కానిస్టేబుల్), పీ. రాజయ్య (హెడ్ కానిస్టేబుల్) లను అదనపు ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగ కాలంలో అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ.. పోలీసు శాఖలో పనిచేసిన ప్రతి రోజు తమ జీవితంలో ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్నారు. తమ సేవా కాలంలో సహకరించిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖలో పనిచేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సమాజానికి తమవంతు సేవలు అందిస్తామని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది మరియు రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 38 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన సత్కారం

- SE రాపెల్లి రవీందర్‌కు కలెక్టర్ చిత్రా మిశ్రా పదవీ విరమణ శుభాకాంక్షలు

**కరీంనగర్, ఆగస్టు 31 (ప్రజా తీర్పు -- ఇమ్రాన్ జోఫ్రి):**

38 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో అంకితభావంతో పనిచేసిన ూజు శ్రీ రాపెల్లి రవీందర్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించారు. గౌరవ కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా గారు రాపెల్లి రవీందర్‌ను శాలువాతో సత్కరించి, ఆయన సుదీర్ఘ సేవలను కొనియాడారు. 38 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ, సేవలకు గుర్తుగా జ్ఞాపికను అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా గారు రాపెల్లి రవీందర్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రిటైర్మెంట్ అనంతర జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవలో ఆయన అందించిన సుదీర్ఘ సేవలు, అంకితభావం చిరస్మరణీయమని పలువురు అధికారులు, సిబ్బంది పేర్కొంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డుపైనే ఫ్రూట్స్ మార్కెట్.. బొమ్మకల్ వద్ద ట్రాఫిక్ తిప్పలు!





- పండ్ల కోసం రోడ్డుపైనే వాహనాలు నిలిపివేత.. నిత్యం ట్రాఫిక్ జామ్
- పట్టించుకోని అధికారులు

**కరీంనగర్, ఆగస్టు 31 (ఇమ్రాన్ జోఫ్రీ, ప్రజా తీర్పు):**

కరీంనగర్--మంచిర్యాల ప్రధాన రహదారిపై బొమ్మకల్ గ్రామం సమీపంలో రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఫ్రూట్స్ దుకాణాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. చల్మెడ దాటిన తర్వాత బొమ్మకల్ రైల్వే బ్రిడ్జి ముందుకు వెళ్లగానే ఎడమ వైపున వరుసగా పలు ఫ్రూట్స్ దుకాణాలు ఏర్పాటు చేశారు. పండ్లు కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు తమ కార్లు, ద్విచక్ర వాహనాలను రహదారిపైనే నిలిపివేస్తుండటంతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఒకవైపు ఫ్రూట్స్ దుకాణాలు, మరోవైపు రోడ్డుపైనే వాహనాల నిలిపివేతతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇది నిత్యం రద్దీగా ఉండే కరీంనగర్--మంచిర్యాల ప్రధాన మార్గం కావడంతో రోడ్డుపై వాహనాలు నిలిపివేయడం ప్రమాదాలకు కూడా దారితీసే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఫ్రూట్స్ అమ్మకాలకు ఎవరికీ అభ్యంతరం లేకపోయినా.. ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా రోడ్డుపై దుకాణాలు, వాహనాల నిలిపివేతకు మాత్రం అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై వాహనాల నిలిపివేతను నియంత్రించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఫ్రూట్స్ దుకాణాలను క్రమబద్ధీకరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

# ఉద్యోగుల ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలి...

రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్....

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 31.**




టీఎన్జీవో జిల్లా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశం లో టి జి ఈ జె ఏ సి రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ ముఖ్య అతిధిగా పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న సమస్యలు ప్రభుత్వం మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన మేరకు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు... సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విగ్రహాదినాన్ని పురస్కరించుకొని.. ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో సి పి ఎస్ రద్దు మరియు పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు భోజన విరామ సమయం నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు.

**సెప్టెంబర్ 10న ఛలో హైదరాబాద్**

సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10వ వ తేదీన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నందు ఏర్పాటు చేయబోయే చలో హైదరాబాద్ కార్యక్రమానికి జేఏసీ పిలుపునిచ్చిందనీ.. ఇట్టి కార్యక్రమానికి టి జి ఈ జె ఏ సి భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,.. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్టడ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు .. అధిక సంఖ్యలో ఉద్యమ స్ఫూర్తితో హాజరై జేఏసీ చేపట్టబోయే ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు.



## అంబేద్కర్ సెంటర్‌లో అధ్వానంగా ఎన్‌హెచ్ రోడ్డు

- గుంతలమయంగా మారిన రహదారి.. నిత్యం ట్రాఫిక్ అంతరాయం.. పట్టించుకోని అధికారులు

**పాల్వంచ, ఆగస్టు 31 (ప్రజా తీర్పు):**



పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన అంబేద్కర్ సెంటర్‌లో ఎన్‌హెచ్ రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి గుంతలమయంగా మారి రాళ్లు, మట్టి బయటకు తేలడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంబేద్కర్ సెంటర్ పాల్వంచలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రహదారి సరిగా లేకపోవడంతో వాహనాలు గుంతలను తప్పించుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. దీంతో ప్రధాన కూడలిలో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్షాలు పడిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి అవి ఎంత లోతుగా ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. రహదారిపై రాళ్లు, కంకర చెల్లాచెదురుగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం కూడా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత రద్దీగా ఉండే ప్రధాన రహదారి ఇంత అధ్వానంగా మారినా సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే రహదారిని పరిశీలించి గుంతలను పూడ్చడంతో పాటు రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అంబేద్కర్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలో ఘనంగా “షీ డిజైనర్ స్టూడియో” రెండో బ్రాంచ్ ప్రారంభం

రాజకీయ, సినీ తారలు, బుల్లితెర ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల సందడితో అట్టహాసంగా ప్రారంభోత్సవం

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) కూకట్‌పల్లి, ఆగస్టు, 31:**

కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లో “షీ డిజైనర్ స్టూడియో” రెండో బ్రాంచ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ గారు సతీసమేతంగా శ్రీమతి లక్ష్మాదేవి గారితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై షీ డిజైనర్ స్టూడియోను ప్రారంభించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివతో పాటు రాజకీయ,మీడియా,సినీ, బుల్లితెర ప్రముఖుల సందడి షీ డిజైనర్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీ, టెలివిజన్ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బుల్లితెర ఫేమ్ ఆర్జే కాజల్, బిగ్‌బాస్ ఫేమ్ సౌజన్య, జబర్దస్త్ ఫేమ్ సత్య, “నేను బాంబాయికి రాను” పాటకు డాన్స్ చేసిన నిఖిత, సీరియల్ హీరోయిన్ దివ్యతో పాటు ఇతర సినిమా హీరోయిన్లు, సీరియల్ హీరోయిన్లు, బ్యూటీషియన్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సీరియల్ నటీనటులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత సందడిగా మార్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ , వసంత్‌నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కిలారి బాబు , బ్లాక్ ప్రెసిడెంట్ సంధ్య , వైస్ ప్రెసిడెంట్ కల్పన, రమణ,వరుణ్‌తో పాటు వసంత్‌నగర్ డివిజన్‌కు చెందిన నాయకులు రామారావు , సురేష్ మారా , అచ్యుత్ రామారావు, సుధాకర్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఆధునిక ఫ్యాషన్ సేవలు: బండి రమేష్ ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, “షీ డిజైనర్ స్టూడియో కేవలం మహిళలకు బొటిక్ సేవలు అందించడానికే పరిమితం కాకుండా, మహిళలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి, ఆధునిక డిజైనింగ్‌కు అవసరమైన సౌకర్యాలను అందించడం అభినందనీయం. కూకట్‌పల్లికి సినీ తారాలోకాన్ని తీసుకువచ్చి, వారికి అవసరమైన అందమైన వస్త్రాలను అందించే స్థాయిలో షీ డిజైనర్ స్టూడియో తన రెండో బ్రాంచ్‌ను కూకట్‌పల్లిలో ప్రారంభించడం ఆనందంగా ఉంది. స్థానికంగా ఇలాంటి సంస్థలు అభివృద్ధి చెందడం అభినందించదగ్గ విషయం” అని అన్నారు.

**నిర్వాహకులకు బండి రమేష్ అభినందనలు**

షీ డిజైనర్ స్టూడియో నిర్వాహకులు జగదీశ్, జయశ్రీ, నలినిలను బండి రమేష్ గారు అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెంది మహిళలకు, ఫ్యాషన్ ప్రియులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సినీ తారలు, బుల్లితెర నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మీడియా మిత్రులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో షీ డిజైనర్ స్టూడియో రెండో బ్రాంచ్ ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా జరిగింది.

# గొల్లపెల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

38 మందికి ఉచిత శస్త్రచికిత్సలు

**కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ఆగస్టు 31**



గొల్లపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. గొల్లపెల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

**సిఐ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం**

ఈ కంటి వైద్య శిబిరాన్ని ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్, ప్రోగ్రామింగ్ చైర్మన్, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి, సర్పంచ్ నల్ల నీరజలతో కలసి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. కంటి చూపు సమస్యలతో బాధపడే నిరుపేదలకు ఉచితంగా పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహించడం గొప్ప విషయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ పోలీసు శాఖ తరఫున ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రతీ పేదవాడికి కంటి వెలుగును అందించాలనే సంకల్పంతోనే రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ మహత్కార్యాన్ని చేపట్టినట్లు తెలిపారు. శిబిరంలో ఎంపికైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఆపరేషన్లు, మందులు, రవాణా మరియు భోజన వసతులను తమ లయన్స్ క్లబ్ ద్వారా సమకూరుస్తున్నామని ఆయన వివరించారు.

**38 మంది ఆపరేషన్‌కు ఎంపిక**

ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన 78 మంది బాధితులకు రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణులు అధునాతన పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతూ, శస్త్రచికిత్స అవసరమున్న 38 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వీరికి అక్కడ ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు, కళ్ళజోళు ళ మరియు భోజన, రవాణా వసతులను లయన్స్ క్లబ్ వారు పూర్తి ఉచితంగా సమకూరుస్తున్నారు.

**అన్నదాన కార్యక్రమం**

శిబిరానికి విచ్చేసిన రోగులకు, వారి అటెండర్లకు ప్రోగ్రామింగ్ చైర్మన్, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు చూపునిచ్చే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ సాగర్, సర్పంచ్ నల్ల నీరజ, సతీష్ రెడ్డి, ప్రోగ్రామింగ్ చైర్మన్ గురిజాల బుచ్చిరెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, పాస్ట్ కార్యదర్శి నరహరి, కోశాధికారి సట్ట సురేష్, లయన్ సభ్యులు మునిగాలా మల్లేశం, శనిగరపు మల్లేశం, లీడ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ తాడూరి శ్రీనివాస ఆచార్య, కచ్చు కొమురయ్య, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.



## ప్రజావాణి అర్జీలపై త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలి

- ఎండ పల్లి మండల ఎంపీడీవో డి. కృపాకర్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 31:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 12 అర్జీలు వచ్చినట్లు నోడల్ అధికారి, ఎంపీడీవో కృపాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ ఎ. అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి కే. మహేష్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. మనోజ్ కుమార్ మండల విద్యా శాఖ సహాయకులు కిషోర్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకురాలు రమణవల్లి,సీడీపీఓ యం.ఆండాలు, ఎస్ డి సి ఓ. మధుకర్ , హౌసింగ్ ఏ ఈ ఎస్. గౌతమి, ఇరిగేషన్ సహాయ ఇంజనీర్ వి.సప్న, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇ. నరేష్, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ సిహెచ్ ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## భద్రాచలం ఐటిడిఎ పిఓకు సేవాలాల్ సేన వినతి

- పోడు భూములకు పూర్తి స్థాయి పట్టాలివ్వాలని డిమాండ్

**పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఆగస్టు 31**

టేకులపల్లి :మండల పరిధిలోని గిరిజన రైతులకు ఉన్న పోడు భూములకు తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి,పూర్తి స్థాయి యాజమాన్య హక్కుల పట్టాలను మంజూరు చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. భద్రాచలం ఐటిడిఎ కార్యాలయంలోప్రాజెక్ట్ ఆఫీసర్ (పిఓ) ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని గిరిజన రైతులు సుదీర్ఘ కాలంగా పోడు భూములపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గతంలో ఐటిడిఎ ద్వారా కొంతమంది రైతులకు జారీ చేసిన తాత్కాలిక మెమోలు ఎక్కడా చెల్లుబాటు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మెమోలను ప్రామాణికంగా తీసుకోకపోవడం వల్ల బ్యాంకులు పంట రుణాలు (లోన్లు) ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయని, దీనివల్ల గిరిజన కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వివాదాల్లేని ప్రతి పోడు భూమికి ఆర్వోఎఫ్ఆర్ ( ఆర్ ఓ ఎఫ్ ఆర్ ) చట్టం ప్రకారం శాశ్వత పట్టాలు ఇవ్వాలని, తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంక్ లోన్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 31 ప్రజా తీర్పు ప్రతినిధి**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ ముదిరాజ్ సంఘం నర్సంపేట పట్టణ నాయకుడు ముత్యాల కమల్ ముదిరాజ్ బావమరిది ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ సంఘం యూత్ నాయకులు మోత్కూరి శ్రీకాంత్ ముదిరాజ్ వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు హాజరై నూతన వధూవరులు శ్రీకాంత్ - మనుశ్రీ లను నిండు నూరేండ్లు సంతోషంగా సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముత్యాల కమల్, పిట్టల రామస్వామి, గోనెల నరహరి, గొర్రె ప్రభాకర్, సార సతీష్, ముత్యాల మురళి, పిట్టల రమేష్, డ్యాగల రామ్ చరణ్ సాయి, పిట్టల నరేష్, శీలం సిద్ధార్థ్, డ్యాగల రమణమ్మ, డ్యాగల స్వరూప, ముత్యాల పల్లవి, చింతల కళావతి, సార సరోజన, శీలం స్వప్న, పిట్టల కవిత, గొర్రె స్వప్న, పిట్టల మానస తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సర్‌లో 33 శాతం ఓటర్ల తొలగింపు దేశంలోనే అత్యధికం

ఢిల్లీలో ఓటర్ జాబితా సమగ్ర సర్వే (సర్) ఫలితంగా రాష్ట్రంలో 47.7 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగిస్తున్నట్టు ఈసీ ప్రకటించింది. సోమవారం ఢిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. దీని ప్రకారం ప్రతి ముగ్గురు ఓటర్లలో ఒకరి పేరును జాబితా నుంచి తొలగించటం సంచలనంగామారింది. ‘సర్’ చేపట్టిన అన్నిరాష్ట్రాలూ, యూటీల్లో ముసాయిదా దశలోనే అత్యధిక శాతం ఓటర్ల తొలగింపు ఢిల్లీలో నమోదైందని, ఇక్కడ 33 శాతం మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని అధికారులు చెప్పారు.



## కాంగ్రెస్ అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ ఆగష్టు 31)**

కరీంనగర్ రూరల్ మండలఓబీ, కొత్తపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుల ఎంపిక కోసం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాలతో సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కార్యాలయ పిఆర్ఓ నాత శ్రీనివాస్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, పిసిసి పరిశీలకులు కూన శ్రీశైలం గౌడ్, ఖాజా ఫక్రుద్దీన్ దరఖాస్తు చేసుకున్న వారితో సమావేశమై మండల కాంగ్రెస్ అధ్యక్షులను ఎంపిక చేస్తారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తు వివరాలు.కరీంనగర్ రూరల్ మండలం బొంగోని గోపాల్, గాండ్ల అంజయ్య, చల్ల మల్లారెడ్డి, మడ్డి రంగయ్య, కూర నరేష్ రెడ్డి, కస్తూరి అశోక్ రెడ్డిలు ఉన్నారు. అలాగే కొత్త పల్లి మండలానికి పెంట శేఖర్ పంజాల స్వామి గౌడ్ సిరిపురం నాగప్రసాద్ బోనాల అశోక్ కుమార్ రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మల్యాల రాజా గౌడ్ రంగన వేణి రవీందర్.



## అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**ఆగస్టు 31, 2026 । ఇమ్రాన్ జోప్రి, ప్రజా తీర్పు**

అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్, భగత్‌నగర్, కరీంనగర్‌లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భాషావేత్త గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు భాష గొప్పతనం, వైభవం, మాధుర్యాన్ని చాటిచెప్పేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, గీతాలు, కవితా పఠనం ఆకట్టుకున్నాయి. గిడుగు వెంకట రామమూర్తి వేషధారణలో విద్యార్థి చేసిన కాస్ట్యూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ అనుదీప్ సౌగాని విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మాతృభాష పట్ల గౌరవం, అభిమానం పెంపొందించుకోవాలని సూచించారు. తెలుగు భాషను ప్రేమించి, దాని గొప్ప వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలుగు విభాగం సమన్వయంతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో భాషాభిమానాన్ని మరింత పెంపొందించాయి.



## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**జుక్కల్, ఆగష్టు 31,(ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా గణేష్ నవరాత్రులు శోభాయాత్రల సందర్భంగా కామారెడ్డిలోనీ కళాభారతి ఆడిటోరియంలో సోమవారం ఎస్పీ రాజేశ్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజచంద్ర మాట్లాడుతూ...గణేష్ మండపాలకు నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సి సి కెమెరాలు ఫైర్ సేఫ్టీ క్యాలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి 10 వరకే లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉందని డిజేలు బాణాసంచా నిషేధమని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సోషల్ మీడియా పుకార్లకు దూరంగా ఉండాలన్నారు.ఈ సమావేశానికి బిచ్కుంద మండలం నుంచి ప్రతినిధులు హాజరై రాబోయే వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల్లో ఎదురయ్యే సమస్యలు ముఖ్యంగా విద్యుత్ సంబంధిత సమస్యలపై శెట్పల్లి విష్ణు మాట్లాడారు. బిచ్కుంద ఎస్సై రాజు ఆదేశాల మేరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, కొట్టం సుధాకర్, నాగంవార్ నగేష్, కొట్టం అఖిల్, హన్మాండ్లు, బుడల చరణ్ పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 31 ప్రజా తీర్పు ప్రతినిధి**



నేడు నర్సంపేట మున్సిపల్ లోని పలు వారుల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేసిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు, స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాణాల ప్రసన్నశ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, సొసైటీ డైరెక్టర్ లాక్కార్సు రమేష్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, దేవజు సదానందం, వడ్డే కుమారస్వామి, వార్డు అధ్యక్షులు బిట్ల మనోహర్, గాజుల రాము, గోపు మహేందర్ రెడ్డి, ఆర్ఐ యూసఫ్, వీఆర్వో రవీందర్, నాయకులు ముదురబోయిన రాజు, స్వామిశెట్టి శేఖర్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు..

# శివారులోని గల్లీగల్లీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం

- అభివృద్ధిలో కరీంనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, 1 స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి
- రూ.130 కోట్లతో 80 కి.మీల పొడవునా వాటర్ డ్రెయిన్స్
- రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్
- 130 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ ఆగష్టు 31)**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీలోనూ నూతనంగా రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నందున కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మోడల్ రోడ్లు, స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, వాటర్ డ్రెయిన్స్ నిర్మాణం వంటి వాటితో తోపాటు అభివృద్ధిలో కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దబోతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు.సోమవారం కరీంనగర్ లోని 45వ డివిజన్ మంకమ్మతోట ఎమ్మెల్సీ గోపాల్ రావు బిల్డింగ్ సమీపంలో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిసనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు, పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులోని ముఖ్యాంశాలు. కరీంనగర్ కార్పొరేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నా. అందులో భాగంగా కేంద్రం నుండి రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులు తీసుకొచ్చినం. ఇవిగాకుండా మరో రూ.30 కోట్లు వచ్చే అవకాశముంది. దీంతోపాటు కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించి రూ.840 కోట్లు నిధులు తీసుకొచ్చినం. ఆయా నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలను మార్చబోతున్నాం. రూ.630 కోట్లతో కరీంనగర్ లో 40 ఫీట్లు అంతకంటే ఎక్కువ మోడల్ రోడ్లను 50 కి.మీల మేరకు నిర్మించబోతున్నం. దీంతోపాటు జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తాం. కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద స్కై వాక్ (హైదరాబాద్ ఉప్పల్ తరహాలో) ను నిర్మిస్తామని చెప్పారు.నగరంలోని ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి వాటిని కూడా సుందరంగా అభివృద్ధి చేస్తాం. దీంతోపాటు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కూడా కొనుగోలు చేసి నగరంలో కాలుష్య రహిత రవాణా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. నగరంలో చిన్నపాటి వర్షానికే అక్కడక్కడా రోడ్లపై నీరు చేరి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున ఆ సమస్య పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో వర్షపు నీటిని తరలించేందుకు మొత్తం 80 కిలోమీటర్ల పొడవునా డ్రైనేజీ కాలువలను నిర్మించి అభివృద్ధి చేసేందుకు రూపొందించేందుకు ప్రతిపాదనలను రూపొందించాం. కరీంనగర్ లో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ అంశం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రతిపాదనలు రూపొందించినం. నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను సేకరించి ప్రాసెసింగ్ కేంద్రంలో వేరు చేసి, రీసైకిల్ చేసి శాస్త్రీయంగా పారవేయడం కోసం "ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ ప్రాజెక్టు -- బదిలీ కేంద్రం, ప్రాసెసింగ్ యూనిట్" ను ఏర్పాటు చేయబోతున్నాం. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని కరీంనగర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం. అందుకోసం ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని కోరుతున్నా.



## విద్య వ్యాపారం అరికట్టాలి

- ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- కార్పొరేట్ విద్యతో మానసిక వికలాంగులు
- డిఏటిఏ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ ఆగష్టు 31)**

విద్యను అంగడి సరుకుగా మార్చే విధానాలను స్వస్తి చెప్పి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డిఏటిఏ ) డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక తారక హోటల్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ మోహినుద్దీన్ మాట్లాడారు. ?తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది కానీ, నాణ్యమైన ఉచిత విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలతోనే నాణ్యత దొరుకుతుందనే భ్రమలో, ప్రజలు విద్యా వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వల్ల ఉన్నత వర్గాలకే మేలు జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ప్రమాణాలు లేకపోవడం వల్ల ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో 75 శాతం మందికి నైపుణ్యాలు లేక ఉద్యోగాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ?రాష్ట్రంలోని 11 ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య కంటే, ఒక్క మల్లా రెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థలోనే అంతకు పైగా అనగా 75 వేల మందికి పైగా విద్యార్థులు ఉండటం ప్రభుత్వ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది సింగిల్ టీచర్ విద్యాసంస్థలు అరాకొరా సదుపాయాలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 92 వేల పాఠశాలలు మూసి వేయబడ్డాయి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ మొత్తం శ్రీచైతన్య, నారాయణ జూనియర్ కళాశాలల యాజమాన్యాల గుప్పిట్లో ఉందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులు మానసిక వికలాంగులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత విద్య అనంతరం 80 శాతం మంది యువకులు నిరుద్యోగులుగా మిగులుతున్నారన్నారు. స్వీడన్, ఫిన్లాన్ లాంటి దేశాలలో మాదిరిగా విద్యా వ్యవస్థ మొత్తం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యాపారీకరణ విధానాలను నిలిపివేసి, అందరికీ సమగ్ర ఉచిత విద్యను అందించే బాధ్యత తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు జి.వెంకటదాసు, డాటా ప్రతినిధి వినాయక్ రెడ్డి కవి షాయెబ్ ఉల్లా జర్నలిస్ట్ ఓ సాంబశివరావు, పెరిక బిక్షపతి డాక్టర్ ఎం ఎన్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాసాయిపేట మండల కేంద్రంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాలమ్మ సమేత రెండవ రోజు గౌరవంగాలు, భవిష్యవాణి, పోతురాజుల విన్యాసాలు

- ప్రశాంతంగా జరిగిన బోనాలు, పాల్గొన్న వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు.
- గ్రామ బొడ్రాయి పండుగ చేయాలని చెప్పిన భవిష్యవాణి.

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) ఆగస్టు 31**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో రెండవ రోజు శ్రీశ్రీశ్రీ మహంకాళి మాత ప్రాంగణంలో గౌరవంగాలు అద్భుతంగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుల మత పార్టీలకు అతీతంగా అందరూ ఒక దగ్గర కలిసి పాల్గొనడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరుపుకున్నారు. మాసాయిపేట గ్రామం పుట్టినప్పుడు నుండి అనవాయితుగా వస్తున్న మహంకాళి అమ్మ పండుగ జరుపుకుంటారు. ఇలా చేయడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని, రైతులకు సుభిక్షంగా పుష్కలంగా పంటలు పండుతాయి అని, పశుపక్షాదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆహారం దొరుకుతుందని గ్రామ ప్రజలు నమ్ముతారు కాబట్టి ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఈ పండుగ జరుపుకోవడం ఆనందగా ఉంటుందని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ మాసాయిపేట్ గంగా యమునా తైజిత్ అని మా మహంకాళి అమ్మ ప్రాంగణంలో వెలిసిన దర్గాకు చదర్,పూలతో అలంకరించి హిందూ ముస్లిం అందరూ కలిసి ప్రార్థనలో పాల్గొంటారు అనంతరం స్వీటు, మలిజ ప్రసాదంగా తీసుకుంటారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశం, డైరెక్టర్ నర్సింలు, పాలకవర్గం, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సిద్ధిరాములు గౌడ్, టిఆర్ఎస్ కాంగ్రెస్,బిజెపి మండల అధ్యక్షులు, వివిధ పార్టీ నాయకులు, యువకులు, కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. మాసాయిపేట్

# అంబేద్కర్ సమాజానికి ఇచ్చిన మహా గ్రంథం భారత రాజ్యాంగం

- శంకర్రావుపేట్ గ్రామ సర్పంచ్ గోలి గంగారెడ్డి..

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 31**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తాసిల్దారు మహమ్మద్ మజీద్, పిలుపునిచ్చారు. ?ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమాన్ని సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్రావుపేట్ గ్రామ సర్పంచ్ గోలి గంగారెడ్డి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా శంకర్రావుపేట్ గ్రామ సర్పంచ్ గోలు గంగారెడ్డి మాట్లాడుతూ ఆకాండు భారత సమాజాని కి అంబేద్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగం వల్ల ఈ రోజు అన్ని హక్కులు అనుభవిస్తున్నాం, నేను సర్పంచ్ గా ఈ స్థాయిలో ఉండడానికి అంబేద్కర్ ఇచ్చిన గ్రంథం భారత రాజ్యాంగం వలన అని తెలిపారు.నామస్మరణ కమిటీ సభ్యులు ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి సోమవారం సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్,సాతల్ల లక్ష్మణ్,సిరికొండ తిరుపతి,వేల్పుల రాజేష్,ఈ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.? అనంతరం నామస్మరణ కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ ?అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం.?ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర రాజయ్య, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు చెవులమాద్ది మల్లేష్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్,నక్క గంగయ్య, బొల్లం గంగరాజం, జేరిపోతుల శంకర్, గొల్లపెల్లి వెంకటేష్, చిపెల్లి పోశయ్య, చెవులమద్ది మల్లయ్య,చెవుల మద్ది విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో ఘనంగా స్ట్రక్చర్ కమిటీ సమావేశం

- కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయం: జీఎం రమేష్

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్)**



బెల్లంపల్లి: సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్మికుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఏరియా ఉత్పత్తి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు బొయ్య మొగిలి, ఏరియా కమిటీ సభ్యులు శేషశైనారావు, జూపాక రాజేష్, బి. జగ్గయ్య, మారం శ్రీనివాస్, అద్నాన్ ఆఫ్రిది తదితరులు పాల్గొని పలు కీలక కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భీమన్న స్టేడియం వాకింగ్ ట్రాక్, గోల్‌పోస్టు మరమ్మతులు, జీఎం కార్యాలయం వద్ద షెడ్ నిర్మాణం, సీఈఆర్ క్లబ్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్‌లో మేల్ జనరల్ అసిస్టెంట్ల భర్తీ, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బోనస్ చెక్కుల విడుదల, హెచ్ఈఎంఎం ఎక్విప్‌మెంట్ వాషింగ్ పాయింట్ వద్ద నీటి ఒత్తిడి పెంపు, సీపీఆర్ఎంఎస్ కార్డుల్లో సవరణలు, హెచ్ఈఎంఎం యంత్రాలకు అవసరమైన స్పేర్ పార్ట్స్ సరఫరా వంటి అంశాలను నాయకులు ప్రస్తావించారు. కార్మిక సంఘ ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. సమస్యలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జనరల్ మేనేజర్ రమేష్ హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పీవో ఖైరగూడ మత్స్యగిరి నరేందర్, ఎస్ఓ టు జీఎం కే. రాజమల్లు, పీవో గోలేటి ఓసీ ఎన్. ఉమాకాంత్, డీజీఎం ఐఈ ఉజ్వల్ కుమార్ బెహెరా, ఏరియా ఇంజనీర్ బి. వీరన్న, డిప్యూటీ సీఎంఓ డా. డి. పాండు రంగాచారి, డీజీఎం పర్సనల్ డి. కిరణ్ బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఇ. స్వామిరాజు, ఎస్ఈ సివిల్ సంగోజు శ్రీధర్, ఎస్ఈ ఈఅండ్ఎం గడ్డం జ్ఞానేశ్వర్, ఎస్ఈ ఈఅండ్ఎం గోలేటి సీహెచ్‌పీ ఎం. కోటయ్య, ఫైనాన్స్ మేనేజర్ ఎం. రవికుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ డి. శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలపై సమీక్ష సమావేశం.

**నర్సంపేట టౌన్ ఆగస్టు 31 ప్రజా తీర్పు ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహనిర్మాణ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, రెవెన్యూ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత అంశాలు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా అందించే చర్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత ఉంది అని, ఇది అధిగమించేందుకు మరియు మార్కెట్ లో కన్నా తక్కువ ధరకు లబ్ధిదారులకు లభించే విధంగా భూపాలపల్లి జిల్లా నుండి అనుమతి ఇచ్చి సరఫరా చేస్తే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగవంతం అయ్యేలా సహకరించాలని మంత్రి ని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యమనేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ

**నర్సంపేట టౌన్ ఆగస్టు 31 ప్రజా తీర్పు ప్రతినిధి**

2001 నుండి తెలంగాణ ఉద్యమం పూర్వపు వరంగల్ జిల్లా అధ్యక్షులు పెద్ది సుదర్శన్ రెడ్డి బాటలో ముందుకు నడవడం జరిగింది. గులాబీ జెండా టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మాటే ధ్యేయంగా ముందుకు నడిచిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పెద్ది పోషించిన పాత్ర చిరస్మరణీయం నాటి టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పెద్ది అందించిన సేవలు మరువలేనిది పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ ఉద్యమానికి ఏ నాటికి తీరని లోటు ... పెద్ది సుదర్శన్ రెడ్డి తన జీవితం మొత్తం ఉద్యమమే ఊపిరిగా ప్రజలే కుటుంబం అని ముందుకు అని సాగాడు ...ప్రజా జీవితాన్ని, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని, నర్సంపేట ప్రాంత అభివృద్ధి కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ప్రజల కోసం జీవితాంతం పరితపించిన నాయకుడిగా పేదల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారు.... ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దార్ల రమాదేవి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బైరి తిరుపతిరెడ్డి, అప్పల సుదర్శన్, రావుల సతీష్ , మచ్చిక నర్సయ్య, రామసాయం ఉపేందర్ రెడ్డి, గుంటి కిషన్, దొంగల సురేష్, మోటూరి రవి, తోట సుదర్శన్, దోనాల రవి, షేక్ ఇర్ఫాన్, మేడిద శ్రీనివాస్, మేడిద రవి, మట్లపల్లి శ్రీనివాస్, వల్లపు శ్రీనివాస్, పేరుమల్ల ప్రభాకర్ రెడ్డి, దాసరి రమేష్, బుస అశోక్, పెరుమండ్ల రవి,పల్నాటి సాంబయ్య, గండ్లోజు భాస్కర్, నల్ల రవీందర్ , వేల్పుల సురేష్, కోరే సుధాకర్, గాదె ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యా ప్రమాణాలతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ విద్య

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ భవనాలకు శంకుస్థాపన

**హుస్నాబాద్ ఆగస్టు 31 రవీందర్ ప్రజా తీర్పు**

నాణ్యమైన విద్యా ప్రమాణాలతో ఇంజనీరింగ్ కళాశాల తీర్చిదిద్దడంలో భాగంగా హాస్టల్స్ భవనాలను శంకుస్థాపన చేసుకోవడం శుభ పరిణామం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర, బాలికల హాస్టల్ నూతన భవనాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఒక్కో హాస్టల్ కు రూ. 7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం రూ. 14.56 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి మాట్లాడారు. హుస్నాబాద్ లోని ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ కి ఏదైనా యూనివర్సిటీ వస్తే బాగుండు అనే మాటలోంచి పుట్టిందే ఈ ఆలోచన అని, వెంటనే దీనికి శ్రీకారం చుట్టడానికి ప్రతిపాదనలు చేశామని గుర్తు చేశారు. పెద్దపల్లి సభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి ఎల్.ఎల్.బి, ఎల్ ఎల్ ఎం, ఫార్మసీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ అడగగానే సీఎం మంజూరు చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరంలో 240 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఇంజనీరింగ్ కళాశాల నాణ్యమైన విద్య ప్రమాణాలు రాజకీయ జోక్యం లేకుండా నడుస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులు తీసుకొస్తున్నామని, ఇప్పటికే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించడం జరిగిందని, పూర్తిస్థాయి హాస్టల్ భవనాల కోసం శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. ఇందులో లైబ్రరీ పెట్టిస్తామని విద్యార్థులు బాగా చదువుకొని ఏ సమస్య ఉన్న దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే గానే కాకుండా విద్యార్థులకు గార్డియన్ గా ఉంటానన్నారు. త్వరలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు రెండు బస్సులు కూడా రాబోతున్నాయని, హుస్నాబాద్ కు కబడ్డీ అకాడమీ వస్తుందని, స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తామని, పారిశ్రామిక కారిడార్ తో పాటు అర్బన్ పార్క్, ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్ చేస్తున్నామని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మంచిర్యాంకులు తెచ్చుకోవాలని తద్వారా మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తానని హామీ ఇచ్చారు. విద్యా బోధనలో చిన్న లోటు ఉన్నా కూడా వైస్ ఛాన్సలర్ దే బాధ్యత అని అన్నారు. రెండు హాస్టల్స్ భవన నిర్మాణాలు సంవత్సరంలోపు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థి నాయకుడిగా ఇంజనీరింగ్ కళాశాల రావడానికి కృషి చేశానని, ఇక్కడ చదివే ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి ఉద్యోగంతో బయటకు వెళ్లాలన్నారు. ఈ కళాశాలకు రావడానికి పోతారం నుండి నాగారం మీదుగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని, హుస్నాబాద్ కు సంబంధించిన విద్యార్థులు ఇక్కడ చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ప్లేస్మెంట్స్ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల వీసీ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డ ఊకె శీరీష మృతి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- ఆరోపణలు ఎదుర్కొంటున్న సానద్ ఉల్లా ఖాన్ పై నిష్పక్షపాత విచారణ జరపాలి
- నేరం రుజువైతే ఉరి శిక్ష విధించాలి
- చీమల సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందునియోజకవర్గం నాయకులు

**పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఆగస్టు 31**



టేకులపల్లి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ములకలపల్లి మండలం, చవిటిగూడెం గ్రామ ఆదివాసీ బిడ్డ శీరీష మృతి ఘటన అత్యంత విషాదకరము ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాశీ... ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం సేవలందించే నర్సు శీరీష ప్రాణాలు కోల్పోవడం ఆదివాసీ సమాజాన్ని కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాము శీరీష మృతికి కారణమైన సానద్ ఉల్లా ఖాన్ పై వచ్చిన ఆరోపణలపై పోలీస్ శాఖ ఎలాంటి పక్షపాతం లేకుండా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ప్రతి ఆధారాన్ని సేకరించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని దర్యాప్తులో నేరం రుజువైతే ఉరి శిక్ష పడేలాచర్యలుతీసుకోవాలని.శీరీషను కుటుంబం కోల్పోయింది కేవలం ఒక కుటుంబ సభ్యురాలిని కాదు సమాజానికి సేవ చేసే ఒక ప్రాణాన్ని.ఈ విషాద ఘటనపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు శీరీష కుటుంబ సభ్యుల తరఫున బలంగా నిలబడి న్యాయపోరాటం చేస్తాం.మహిళల భద్రతపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి.మహిళలు, ముఖ్యంగా నర్సులు రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు పూర్తి భద్రత కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, న్యాయం ఆలస్యం కావడం అయితే బాధిత కుటుంబం బాధను మరింత పెంచడమే.కావున శీరీష కుటుంబానికి తక్షణ న్యాయం, తగిన పరిహారం, పూర్తి రక్షణ కల్పించాలి... శీరీష కు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని డిమాండ్ చేశారు.




## మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్


**సిద్దిపేట 31ఆగస్టు, ప్రజా తీర్పు**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ దేశానికి అందించిన సేవలను అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు. భారత ప్రభుత్వం ఆయన జన్మదినమైన ఆగస్టు 29ను జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తోంది. క్రీడారంగంలో అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు పేరుతో ఆయనను గౌరవించడం జరుగుతోంది. మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీ క్రీడకు విశేష సేవలందించి, 1928, 1932, 1936 ఒలింపిక్ క్రీడల్లో భారత జట్టు వరుసగా మూడు బంగారు పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి ఆదర్శమని అధికారులు పేర్కొన్నారు. నేటి యువత మేజర్ ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడా రంగంలో ప్రతిభను చాటుతూ దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చేయూత పింఛన్దారుల గడువు సెప్టెంబర్ 15 కు పొడిగింపు

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 31:**

తెలంగాణ రాష్ట్రంలో చేయూత పింఛన్దారుల గణము ప్రభుత్వం సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. గతంలో ప్రకటించిన ప్రకారం గడువు నిన్నటితో ముగియాల్సి ఉంది. చాలామంది కోరిక మేరకు చేయూత పెంచిన అప్లికేషన్ గడువును పొడిగించడం జరిగింది. నిన్నటి వరకు 4.50 లక్షల మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది.



GOVERNMENT OF TELANGANA
SOCIETY FOR ELIMINATION OF RURAL POVERTY (SERP)
RURAL DEVELOPMENT DEPARTMENT

CIRCULAR

No. 131/SERP/SSP/NEW SANCTIONS/2026-2 Dt. 31-08-2026

Sub:- SERP Telangana – Cheyutha Social Security Pensions – Sanction of New Pensions to specified categories in Phase-1 – Extension of date for receipt of applications – Reg.

Ref:- 1. This office Circular No. 131/SERP/SSP/NEW SANCTIONS/2026 dt. 10-08-2026.
2. Meeting convened by the CEO SERP with Civil Society Organization dt. 31-08-2026.

-o0o-

Vide the reference 1st cited, the process for sanction of new pensions under the Cheyutha Pension Scheme has been initiated, and applications were permitted to be received up to 31-08-2026.

Further, in order to facilitate all eligible and vulnerable persons to submit their applications, the last date for receipt of applications under the Cheyutha Pension Scheme is hereby extended up to 15-09-2026. The District Collectors are requested to take necessary action accordingly and ensure wide dissemination of the extended date among the eligible beneficiaries.

CHIEF EXECUTIVE OFFICER

# ప్రైవేట్ ఉపాధ్యాయులకూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలి

- ప్రైవేట్ టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి సింగనబోయిన శ్రీశైలం,

**నర్సంపేట టౌన్ ఆగస్టు 31 ప్రజా తీర్పు ప్రతినిధి**



ఉపాధ్యాయుడు ప్రభుత్వ స్కూల్స్ లో బోధించిన ప్రైవేట్ ప్రైవేట్ స్కూల్స్ లో బోధించినా, విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఒక్కటే, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నాం, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించడం మన సంప్రదాయం అయితే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల విషయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదు, విద్యారంగంలో ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ స్కూల్ లో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయులు కూడా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు,

### విద్యార్థి భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే బాటసారి

ఒక విద్యార్థి మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదు క్రమశిక్షణ, విలువలు, బాధ్యత, సామాజిక స్పృహ, సృజనాత్మకత వంటి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో గొప్పది, ప్రైవేట్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా ప్రతిరోజూ విద్యార్థుల కోసం ఎంతో శ్రమిస్తున్నారు, అలాగే ఎన్నో అవమానాలు కూడా ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఉదయం నుంచి సాయంత్రం వరకు బోధనతో పాటు పరీక్షల నిర్వహణ, విద్యార్థుల సందేహాల నివృత్తి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వారి సేవలను కేవలం వారు పనిచేస్తున్న సంస్థ స్వభావం ఆధారంగా కొలవడం సరైన విధానం కాదు, అవార్డు అనేది ఉద్యోగం ఆధారంగా కాదు... సేవ ఆధారంగా ఉండాలి "ఉత్తమ ఉపాధ్యాయుడు" అనే గుర్తింపు ఒక ప్రభుత్వ టీచర్ హోదాకు మాత్రమే పరిమితం కాకూడదు, నిజంగా ఉత్తమంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎవరు? విద్యార్థుల జీవితాల్లో ఎలాంటి మార్పు తీసుకొచ్చారు? విద్యార్థుల ప్రతిభను ఎలా వెలికి తీశారు? సమాజానికి ఉపయోగపడే పౌరులుగా వారిని ఎలా తీర్చిదిద్దారు? వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అవార్డులను అందించాలి, నేడు ప్రభుత్వ స్కూల్స్ లో కంటే ప్రైవేట్ స్కూల్ లో ఎక్కువ మంది విద్యను అభ్యసిస్తున్నారు కావున ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ఎంత అవసరమో, ప్రైవేట్ పాఠశాలల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం కూడా అంతే అవసరం

### ప్రభుత్వం సమాన అవకాశాలు కల్పించాలి

ప్రభుత్వం నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలి, ఇందుకోసం పారదర్శకమైన మార్గదర్శకాలను రూపొందించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుంచి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేయాలి, అవార్డు పొందే ఉపాధ్యాయుడి ఎంపికలో బోధనా నాణ్యత, విద్యార్థుల ప్రగతి, వినూత్న బోధనా పద్ధతులు, సామాజిక సేవ, విద్యార్థుల్లో విలువల పెంపకం, వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి వంటి అంశాలను ప్రమాణాలుగా తీసుకోవచ్చు.

ఉపాధ్యాయుడిని గౌరవించడం అంటే విద్యను గౌరవించడం విద్యకు ప్రభుత్వ, ప్రైవేట్ అనే భేదం ఉండకూడదు. విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రతి ఉపాధ్యాయుడికి గౌరవం దక్కాలి. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న మనం, ఆయన చూపిన విద్యా విలువలకు అనుగుణంగా ప్రతి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడిని గౌరవించాలి.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు కూడా రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించే విధానాన్ని తీసుకురావాలి. ఉపాధ్యాయుడి గొప్పతనం ఆయన పనిచేసే పాఠశాల రకంలో లేదు... ఆయన తీర్చిదిద్దిన విద్యార్థుల భవిష్యత్తులో ఉంది. ప్రభుత్వం స్పందించాలి -- ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా సముచిత గౌరవం కల్పించాలని శ్రీశైలం ప్రభుతాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, పరపల్లి సాంబయ్య సాంబయ్య, కొనుకటి రాజు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ పై ఎఫ్.ఐ.ఆర్. అన్యాయం

## డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 31.**

ఉత్తరాఖండ్ బిజెపి శ్రేణులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి. నందయ్య. భారత పార్లమెంట్ లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయటం అన్యాయమని, ఉత్తరాఖండ్ పోలీసులు తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయటాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నల్ల రిబ్బన్ లు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న ర్యాలీ ప్రదేశంలో బిజెపి శ్రేణులు కుల వివక్షతో కూడిన శుద్ధికరణ కార్యక్రమాన్ని నిరసిస్తూ, ఆ ఘటనకు బాధ్యులైన వారిపై ఎఫ్. ఐ. ఆర్. నమోదు చేయాలని డిమాండ్ చేసిన లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై ఉత్తరాఖండ్ పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయటం అన్యాయం అన్నారు. ఈ విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి తమ ప్రతీకార చర్యలను మానుకోవాలన్నారు. దేశ ప్రజలు అంత గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఇంటికి పంపించడం ఖాయమన్నారు. తక్షణమే సంఘటనకు కారకులైన ఉత్తరాఖండ్ బిజెపి శ్రేణులు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో అంతరించిపోతున్న అంటరానితనాన్ని మతతత్వ శక్తులు మళ్లీ తెరమీదకు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కే అంతటి ఘోర పరాభవం జరిగితే సామాన్యుడు పరిస్థితి మతతత్వ శక్తులు పాలనలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. తక్షణమే ఉత్తరాఖండ్ బిజెపి శ్రేణులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త మోహన్,పిసిసి కార్యదర్శి బండ శంకర్,పిసిసి సేవాదళ్ కార్యదర్శి ముకేశ్ కన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్, ఎన్ ఎస్ యూ ఐఅధ్యక్షులు భార్గవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి కూసరి అనిల్, పులి నరసయ్య,ఉపాధ్యక్షులు జల్ల రవి, ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## సుజాతనగర్ డివిజన్ పరిధిలోని నాలుగు వార్డుల సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా తీర్పు, ఆగస్టు 31**

సుజాతనగర్: సుజాతనగర్ డివిజన్ పరిధిలోని నాలుగు వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ధర్మా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం మినహా అనేక హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిరుద్యోగ భృతి, ఆసరా, వికలాంగుల పింఛన్లపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. సుజాతనగర్ డివిజన్ పరిధిలోని నాలుగు వార్డుల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని అన్నారు. కొత్త ఇంటి నంబర్లు మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీధిలైట్లు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీలను పూడిక తీయకపోవడంతో మురికి కూపాలుగా మారి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, దీంతో ప్రజలు జ్వరాలు, అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం బ్లీచింగ్ కూడా చల్లే పరిస్థితి లేదని, గతంలో కొనసాగిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం మూతపడటంతో మంచినీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. పన్నుల భారం పెంచుతున్న అధికారులు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పంచాయతీలు ముద్దు.. కార్పొరేషన్ వద్దంటూ ప్రజలతో కలిసి సీపీఎం పోరాటం చేసినప్పటికీ ఏడు గ్రామ పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేశారని ధర్మా అన్నారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచినీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పౌరసరఫరాల ద్వారా ప్రభుత్వం హామీ ఇచ్చిన 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని కోరారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాత్రాల తిరుపతిరావు, గండమల భాస్కరరావు, కొండే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ పాఠశాలలో ఇష్టారాజ్యం

- డీఈఓకు ఫిర్యాదు చేసిన టీఆర్పీ ఇంఛార్జి జాదవ్ ఈశ్వర్

**జుక్కల్, ఆగష్టు 31, (ప్రజాతీర్పు )**



కామారెడ్డి జిల్లా మద్నూర్ పీఎంశ్రీ పాఠశాలలో నైట్ వాచ్?మన్? ఒకరికి బదులుగా మరొకరు విధులు నిర్వర్తిస్తున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జుక్కల్ ఇన్చార్జి జాదవ్ ఈశ్వర్ ఆరోపించారు. సోమవారం ఈమేరకు ఆయన డీఈవో మల్లికార్జున్?కు కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎంశ్రీ పాఠశాలలో నర్సింహాస్వామి అనే వ్యక్తి నైట్ వాచ్?మన్?గా ఉన్నారన్నారు. అయితే ఆయన స్థానంలో సురేష్ అనే వ్యక్తిని నియమించుకుని ప్రభుత్వం నుంచి సుమారు రూ.70వేల వరకు పొందుతున్నారని తెలిపారు. నర్సింహాస్వామి అనే వ్యక్తి గత రెండేళ్లుగా విధులకు హాజరు కావడం లేదన్నారు. సురేష్ అనే వ్యక్తికి రూ.5 నుంచి 6 వేలు ఇచ్చి అతనికే ఫేస్ రికగ్నేషన్ కూడా చేయించారన్నారు. సురేష్ అనే వ్యక్తి నర్సింహస్వామిగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. వచ్చే వేతనానికి మాత్రం నర్సింహ స్వామి అకౌంట్ ఉందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం చేయాల్సిన వ్యక్తి అతని స్థానంలో మరొకరిని విధులు చేపిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సంబంధిత అంశానికి సంబంధించి పూర్తి ఆధారాలతో డీఈవోకు ఫిర్యాదు చేశానని, ఈ స్కామ్?పై పూర్తి విచారణ జరిపి సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. డీఈఓను కలిసిన వారిలో పార్టీ నాయకులు రాజ్ పాల్, శ్రీనివాస్ ఉన్నారు.

# ఘనంగా మారంపల్లి రాజయ్య ప్రధానఉపాధ్యాయుడి ఉద్యోగ విరమణ కార్యక్రమం

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఆగస్టు 31:**



వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం సేవలందించిన మారంపల్లి రాజయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని తోటి ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మారంపల్లి రాజయ్యకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మారంపల్లి రాజయ్య మారుమూల గ్రామమైన రుద్రంగిలో జన్మించి, విద్యను తన జీవితానికి ప్రధాన ఆయుధంగా మలుచుకొని ఎన్నో కష్టనష్టాలను అధిగమించి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఎంతో ఆప్యాయతతో మెలుగుతూ, వారి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ఉపాధ్యాయుడిగా తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఆయన సేవలు, క్రమశిక్షణ, అంకితభావం, సహృదయత తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా మారంపల్లి రాజయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాల ఫలితంగానే తనలాంటి ఎంతోమంది విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోగలిగారని పేర్కొన్నారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, చైతన్యం, ఆత్మగౌరవం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి, సమాజానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన కాలంలో తనకు సహకరించిన అధికారులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మారంపల్లి రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వామిగా నిలిచిన మారంపల్లి రాజయ్య సేవలు అభినందనీయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, ఇకపై కూడా సమాజానికి తన అనుభవాన్ని అందిస్తూ విద్యార్థులకు మార్గదర్శిగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం మారంపల్లి రాజయ్యను తోటి ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆయన భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కౌన్సిలర్లు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 31 ప్రజా తీర్పు ప్రతినిధి**

చెన్నారావుపేట మండలం జల్లి గ్రామపంచాయతీ సిబ్బంది సౌరపు తిరుపతి తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబానికి సోమవారం ఉదయం సర్పంచ్ యాట సుధాకర్ క్వింటన్ బియ్యం సహాయం చేశారు మరియు ఉప సర్పంచ్ మెరుగు బాబు వార్డు మెంబర్స్ చెట్ట పోయిన రఘుపతి అంబాల బిక్షపతి పోలిశెట్టి అశ్విని కొర్ర సువాలి చాగంటి స్వప్న గంధం లావణ్య చీకటి శిరీష అందరూ కలిసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చాగంటి రాజు కొర్ర మోహన్ చీకటి నందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన ఎం.ఏ. మక్సూద్

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 31:**

సోమవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా ఎం.ఏ. మక్సూద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజా మొయినుద్దీన్ చేతుల మీదుగా వజ్రేష్ యాదవ్ నివాసంలో అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు సూచించారు. మైనారిటీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన బాధ్యత మైనారిటీ సెల్‌పై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఏ. మక్సూద్ మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముజీబ్, ఖయ్యూం భాయ్, యూసుఫ్ భాయ్, మజర్ భాయ్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో మీడియాతో మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి వాసుదేవరెడ్డి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 31:**



హైదరాబాద్, తెలంగాణ భవన్ లో సోమవారం ఎస్సి,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ తో కలసి మీడియాతో రాష్ట్ర కార్పొరేషన్ (విసిసి) మాజీ చైర్మన్ డాక్టర్ కె. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమానికి బిఆర్ఎస్ సర్కార్ 10 సంవత్సరాలలో ఏం చేసిందో సమాధానం చెప్పాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నకు... దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ ది కేసీఆర్ హయంలో దివ్యాంగుల ఆత్మగౌరవం ఆకాశమంత ఎత్తు పెరిగింది. కేవలం పెన్షన్ రూపం లోనే కెసిఆర్ హయం లో దివ్యాంగులకు 10వేల 300కోట్ల రూపాయలు చెల్లించాము. ఉమ్మడి ఎపి లో దివ్యంగులకు సబ్సిడీ పై ఇచ్చిన వాహనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 100% సబ్సిడీ తో ఉచితంగా ఇచ్చాం. కొత్తగా వినికిడి లోపం ఉన్న బధిరులకు 4జి స్మార్ట్ సెల్ ఫోన్స్ ప్రవేశపెట్టి ఉచితంగా అందించాం. అనేక నూతన సహాయ ఉపకరణ పథకాలకు శ్రీకారం చుట్టాం. కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ దివ్యాంగులకు ఉచిత కోచింగ్ తో పాటు పుస్తకాలను ఫ్రీగా అందించాం. సబ్సిడీ రుణలను అందించాము. ఎవరి హయంలో దివ్యాంగులకు మేలు జరిగిందో మంత్రి లక్ష్మణ్ కుమార్ తో చర్చకు నేను సిద్ధం. గొప్ప మనసుతో,మానవత్వంతో ఆలోచించి కొత్త పథకాలు తెచ్చింది కేసీఆర్. కాంగ్రెస్ హయంలో ఒక్క కొత్త పథకమైనా దివ్యాంగులకు తెచ్చారా?. మేం తీసుకువచ్చిన పథకాలను మీరు కంటిన్యూ చేస్తున్నారు దాంట్లో కొత్తేముంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చారా?. నాడు ఫించన్ ను రూ. 500 నుండి ఎనిమిదింతలు చేసి 4016/- వేలకు పెంచింది కేసీఆర్. దాదాపు 40 వేల దివ్యంగుల పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది. దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం ఎందుకు కల్పించలేక పోతోంది. రేవంత్ రెడ్డికి పిల్లనిచ్చిన మామ పద్మారెడ్డి, ఆయన సోదరుడు జైపాల్ రెడ్డి దివ్యాంగులే కదా.. వారిని స్ఫూర్తిగా తీసుకోనైనా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించాలనిపిచ్చట్లేదా?. ఇటీవల దివ్యాంగుల కార్పొరేషన్ లో ప్రైవేటు వాళ్లకు టెండర్లు ఇచ్చి కొనుగోలు చేసిన ఉపకరణాలలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నయి. 7920 మంది లబ్ధిదారులకు పరికరాలని చెప్పారు. అందులో సగం మంది కూడా లబ్ధి చేకూరలే.. కొన్నవాటికి పంచిన వాటి మధ్య భారీ వ్యత్యాసం ఉన్నది. పంపిణీ చేసిన కొన్ని మోటర్ వాహనాలలో ఞా=ఞా× ( ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆమోదలేని కారణంగా తెలంగాణ రవాణా శాఖ వాటిని అడాప్టెడ్ వెహికల్స్ గా నమోదు చేయకుండా రిజిస్ట్రేషన్ ఆపేసింది. దీనివల్ల దివ్యాంగుల లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ కాకపోవడం వల్ల ఇన్సూరెన్స్ లేక చట్టబద్ధ హక్కులు కోల్పోతున్నారు. ఇప్పటివరకు టెంపరరీ రిజిస్ట్రేషన్ లేదు, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కాలేదు దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరిగి, తిరిగి వారి ఓపిక నశిస్తుంది. రవాణా శాఖ అధికారులను కలిస్తే మీ వాహనాలకు ఏఆర్ఏఐ సర్టిఫికెట్ లేదు కాబట్టి మేము రిజిస్ట్రేషన్ చేయమని చెప్పి తిప్పి పంపిస్తున్నారు. కొందరు దివ్యాంగులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారికి థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాలేదు. వాహనాల పంపిణీలో కిరణ్ మోటార్స్ అనే సంస్థ అక్రమాలకు పాల్పడింది. ఇందులో మంత్రి వాటా ఎంత?. అధికారులు,కార్పొరేషన్ చైర్మన్ వాటా ఎంత?. గత బిఆర్ఎస్ సర్కార్ హయాంలో 70% టెండర్లు ప్రభుత్వ రంగ సంస్థలకే ఇచ్చి కొనుగోలు చేశాం కానీ ప్రస్తుతం గైడ్లైన్స్ మార్చి అన్ని ప్రైవేటు వారికి టెండర్లు ఇవ్వడంలో ఆంతర్యమేంది. కమిషన్లు దండుకోవడం కోసమేనా?. ఆ కమిషన్లలో మంత్రి వాటా ఎంత?. అధికారుల వాటా ఎంత?. చైర్మన్ వాటా ఎంత?. జరిగిన అక్రమాలపై విజిలెన్స్ ఏసీబీ విచారణ చేపట్టాలి. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. లేదంటే భవిష్యత్తులో పెద్ద పోరాటం నిర్వహిస్తాం..! ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులో దివ్యాంగుల కాలమ్ ఎందుకు పెట్టలేదు?. బ్యాక్ లాగ్ పోస్టులు ఎందుకు భర్తీ చేయడం లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధించిన పాలేరు నియోజకవర్గంలో దివ్యాంగులకు 22 వాహనాలు మంజూరు అయితే 8 పెండింగ్ లో పెట్టారు. ఆ ఎనిమిది మంది బీఆర్ఎస్ సానుభూతిపరులు కావడంతో పొంగులేటి వాహనాలు పంపిణీ చేయలేదు. ఆ వాహనాలు తుప్పుపట్టి పోతున్నా మంత్రి కనికరం చూపలేదు. ఫ్యూచర్ సిటీ కి డబ్బులున్నాయి కానీ.. థివ్యాంగుల సంక్షేమానికి సీఎం దగ్గర డబ్బులు లేవు. హరీష్ రావు వాస్తవాలు మాట్లాడితే అడ్లూరి ఉలుకు, భుజాలు తడుముకోవడం ఎందుకు?. రిజిస్ట్రేషన్ లేని వాహనాలు దివ్యాంగులకు పంచినందుకు మంత్రుల పై కేసులు పెట్టాలి. దివ్యాంగుల సంక్షేమం గురించి అడ్లూరి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మీ నుంచి మేము నీతులు నేర్చుకోవాల్సిన అవసరం లేదు. దివ్యాంగుల హక్కుల కోసం బీ ఆర్ ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది. జీవో 34 గురించి లక్ష్మణ్ కుమార్ కి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. తన శాఖ పై అడ్లూరికి ఏ మాత్రం పట్టు లేదని ఆయన వ్యాఖ్యలతో తేలిపోయింది. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి దివ్యాంగుల శాఖ ను వేరు చెయ్యడానికే ఆ జీవో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చామంటూ సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అమలు చేసి చూపించాలన్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ను మూసి వేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. గత బిఆర్ఎస్ హయాంలో ఉద్యోగుల సంఖ్య 60 ఉండే ప్రస్తుతం 15 కు వచ్చింది. బలోపేతం చేస్తామన్నారు కదా మరి బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు ఎందుకు?.. అంటూ ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిలదీసిన మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి.

